# కర్నూలు | నంద్యాల వార్త

11 డిసెంబర్ , 2024 బుధవారం పేజీలు 4


## రైతులను నట్టేట ముంచుతున్న.. కూటమి ప్రభుత్వం..!

**- నంద్యాల వైస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** రైతులను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచుతుందని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 13న రైతుల కోసం రైతులతో కలిసి నంద్యాల టౌన్ ఉదయానంద్ హోటల్ దగ్గర నుండి కలెక్టరేట్ అఫీసు వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర 75 కేజిల బస్తా కనీస మద్దతు ధర రూ.1725లు కానీ రూ.400ల మేర నష్టపోతున్న రైతులను పట్టించుకోకపోవడంతో సిండికెట్‌గా మారి దళారీలు రైతులను దోచుకుంటున్నారన్నారు. దీని అరికట్టలేక కూటమి ప్రభుత ్వం నిద్రపోతుందన్నారు. ఎన్నికల ముందు సుఖీభవ అంటూ వచ్చి పచ్చిమోసం చేశారని రూ.20 వేలు ఇస్తామన్న మాట ఎత్తని కూటమి ప్రభుత్వమన్నారు. సూపర్ సిక్స్ హామీలు కనుమరుగు జగనన్న ఇచ్చిన రైతు భరోసాకు ఎసరు ఖరీఫ్ ముగిసింది రబీ వచ్చింది అయినా అచూకి లేని అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందక రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. గత ప్రభుత ్వంలో పంట ఈ క్రాపింగ్, ఆర్బీకేల ద్వారా కొనుగోలు ప్రక్రియ, రైతులకు తప్పనిసరిగా మద్దతు ధర వచే ్చందన్నారు. ఎక్కడా దళారి లేని వ్యవస్థను వైసీపీ ప్రభుత ్వ హయాంలో అమలు చేసిందన్నారు.



నంద్యాల్లో జరగబోయే రైతులతో కలసి ర్యాలీకి భారీ ఎత్తున వైసీపీ నేతలు శ్రేణులు హాజరు కావాలని ఈసందర ్బంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరారు.

## అమ్మా.. నేను చేసిన.. పాపం ఏమిటో..!?

**: మానవత్వం మంట కలిసిన వేళ కాలువలో .. నవ జాతి శిశువు..!**

**కోవెలకుంట్ల, డిశంబరు 10,ప్రభాతవార్త**

అప్పుడే తల్లి కడుపు నుండి బయట పడ్డ నవ జాత శిశువును ఏ కన్నతల్లో తన కామావాంక్షలు తీర్చుకుని నవజాతి శిశువునకు జన్మనిచ్చి భరించలేక కాలువలో పడ వేసిన తీరు చూసిన వారందరి కంట తడి పెట్టిస్తుంది. మంగళవారం తెల్లవారు జామున కోవెలకుంట్ల పట్టణంలోని గడ్డ వీదిలో నవజాతి శిశువు అప్పుడే తల్లి పేగు తెంచుకుని భూమి మీద పడింది.వెంటనే ఆశిశువుని కాలువ చెంతకు చేరాడు.. దీనిని చూసిన వీది జనం విషయాన్ని పోలీసులకు తెలుపగా వారు వచ్చి కాలువలో నుండి బయటకు తీసే లోపల శిశువు మృతి చెందాడు.ఏ తల్లికి బారం అయిందో తెలియదు కాని ఏకంగా మగ బిడ్డను కాలువ చెంతకు చేర్చడం వెనుక అది అక్రమ సంతానం అయిఉంటుందని స్థానికులు అంటున్నారు.మొత ్తం మీద నవజాతి శిశువు అమ్మ నేను చేసిన పాపం ఏమిటిని ప్రశ్నిస్తు .. ఎక్కడి నుండి వచ్చాడొ తిరిగి అక్కడికే.. చేరిన తీరు అందరినీ కంట తడి పెట్టిస్తుంది.



# భూ వివాదాలే..అధికం..!

- మంగళవారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు
- ఇప్పటి వరకు మొత్తం 1206 అర్జీలు స్వీకరణ




**జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో భూములకు సంబంధించిన వివాదాలపైనే ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. చాలావరకు రెవెన్యూ సదస్సులలో ఇతర విభాగాలకు సంబంధించిన ఫిర్యాదుల కన్నా భూములకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా రావడం గమనార్హం. అయితే ఈ రెవెన్యూ సరస్సులలోనైనా తమ వివాదాలకు పరిష్కారం దొరుకుతుందా అని అర్జీదారులు ఆశతో ఎదురుచూస్తున్నారు.**

**కర్నూలు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** జిల్లాలో మంగళవారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మంగళవారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం గజనహల్లి గ్రామం 46 , నందవరం మండలం సోమలగూడూరు గ్రామం 56, కోసిగి మండలం సత్తనూర్ గ్రామం 38, తుంబిగనూరు గ్రామం 4, మంత్రాలయం మండలం బుదూర్ గ్రామం 13, పెద్దకడబూరు మండలం బప్పలదొడ్డి గ్రామం 6 , ఆదోని మండలం హానవాలు 26, మదిరే 60, హోలగుంద మండలం ఎల్లార్తి గ్రామం 13, కౌతాళం మండలం హాల్వి గ్రామం 58, ఎమ్మిగనూరు మండలం ఎమ్మిగనూరు గ్రామం 40, సర్థపురం గ్రామం 6. కర్నూల్ రెవెన్యూ డివిజన్ లోని ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామం 52, కల్లూరు మండలం పర్ల గ్రామం 66, వెల్దుర్తి మండలం లక్ష్మీ నగరం గ్రామం 32, కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం 46, కర్నూల్ రూరల్ మండలం పూడూరు గ్రామం 24, గూడూరు మండలం పెంచికలపాడు గ్రామం 9, సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామం 6. పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం జూటూరు గ్రామం 14, తుగ్గలి మండలం ముక్కెల గ్రామం 13, క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామం 7, మద్దికేర మండలం యాదవల్లి గ్రామం 8, ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం 21, చిప్పగిరి మండలం నెమకల్ గ్రామం 21, ఆస్పరి మండలం ములుగుందం గ్రామం 12, హాలహర్వి మండలం బాపూరం గ్రామం 1, పచ్చరపల్లి గ్రామం 1, దేవనకొండ మండలం జిల్లేడుబుడకల గ్రామం 10 మొత్తం 29 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 709 అర్జీలను అధికారులు స్వీకరించారు..

ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 4, ఇంటి పట్టాల కొరకు 5, ప్రభుత్వ భూమి కొరకు 1, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 21, రీ సర్వే గ్రీవెన్సు 9, జిఎస్ డబ్ల్యూఎస్/మీసేవ గ్రీవెన్స్ 2, ఇనామ్స్ గ్రీవెన్స్ 1, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 569, రెవెన్యూ అండ్ అదర్ కోర్ట్స్ 1, ఇతరాలు 96 మొత్తం కలిపి 709 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది(మొదటి రోజున) 270 అర్జీలు , 9 వ తేది ( రెండవ రోజు) 227 అర్జీలు, 10 వ తేది 709 అర్జీలు మొత్తం ఇప్పటి వరకు 1206 అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.

## పయావుల కేశవకు పుష్పగుచ్చం

**: జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్‌రాణా**

**నంద్యాల, డిశంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర అర్థికమంత్రి నంద్యాల జిల్లా ఇంచారి జ మంత్రి అయిన పయావుల కేశవ నంద్యాలకు రావడంతో నంద్యాల అథిది గృహములో అయనకు కలెక్టరు రాజకుమారి, యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా, జేసి విష్ణుచరణ్‌లు స్వాగము పలికారు. మంగళవారము నంద్యాలలో జరిగే జిల్లా అబివృద్ధి మండలి సమావేషానికి ఉదయం 10గంటలకు రాష్ట్ర అర్థిక మంత్రి పయావుల కేశవ నంద్యాల అర్‌అండ్‌బి అథిది గృహారనికి చేరుకున్నారు. అయన అక్కడకు రాగనే కలెక్టరు , యస్‌పి,జేసిలు స్వాగతం కలికారు. అనంతరం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి అర్థిక మంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతించారు. అనంతము రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యడి ఫరూక్, అలాగే అళ్లగడ్డ యంయల్‌ఏ భూమా అఖిల ప్రియ, శ్రీశైలం యంయల్‌ఏ బుడ్డా రాజశేఖరెడ్డి డోన్ యంయల్‌ఏ కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, తెలుగు దేశం నాయకు ఎవిసుబ్బారెడ్డి,మాజీ యంయల్‌ఏ భూమా బ్రహ్మనందరెడ్డి,పాణ్యం యంయల్‌ఏ గౌరుచరితారెడ్డి, దర్మవపు సుబ్బారెడ్డి, యంయల్‌సి రాజగోపాల్‌రెడ్డి యంయల్‌ఏ గిత్తా జయసూర్య, తదితరులు మంత్రికి స్వాతగము పలికారు.



## రబీలో ఆరుతడి పంటలు మాత్రమే సాగుచేయండి




**నంద్యాల, డిశంబరు 10,ప్రభాతవార్తప్రతినిది**

రబీ సీజన్‌లోసాగు నీటి కాలువల కింద ఉన్న రైతులు అరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు అర్థిక ప్రణాళికల వాణిజ్య పన్నులశాక మంత్రి పయ్యావుల కేశవ చెప్పారు.మంగళవారము కలెక్టరెట్ పిజిఅర్‌యస్ మాల్లో జిల్లా అబివృద్ధి సమావేషం జిల్లా సాగు నీటి పారుదల సలహా మండలి సమావేషం నిర్వహించారు.ఈకార్యక్రమలో న్యాయ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ రోడ్డు భవనా శాఖమంత్రి బిసి జనార్దనరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి జిల్లా కలెక్టరు రాజకుమారి, ఎమ్మెల్సీ రాజగోపాలరెడ్డి ఎమె ్మయల్‌లు వరదరాజులరెడ్డి కోట్ల జూర్యప్రకావ్‌రెడ్డి గౌరు చరితారెడ్డి బుడ్డా రాజశేఖరెడ్డి భూమి అఖిలప్రియ గిత్తా జయసూర్య, జేసి విష్ణుచరణ్ ఇతర జిల్లా అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బమగూ మంత్రి కేశవ మాట్లాడుతూ సాగు నీటి కాలువల కింద రమీ సీజలన్లఓ అరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని రైతులకు సూచించారు. తెలుగు గంగ కింద 84 వేల ఎకరాలు యస అర్‌బిసి కింద 90 వేల ఎకరాలకు అరుతడి పంటలకు వారబంది పద్దతిలో మార్చి 31 వరకు సాగునీరును ఇచ్చేందుకు నీటిని విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. శైలం జలాశయంలో కేవలము 27టియంసిలు మ్తారమే నారు నిల్వ ఉందని నీటి లభ్యతను బట్టి వివరాలను వెల ్లడిస్తామని మంత్రిఇ తెలిపారు. అలగనూరు బ్యాలెన్సు రిజర్వాయరు మరమ్మత్తులకు మూడు కోట్ల ప్రతిపాదనలు గత ప్రభుత్వం విస్మరించి ప్రస్తుతం 34కోట్లకు చేరిందన్నారు. వంద సంవత్సరాలు9 చరిత్ర ఉన్న కెసి కెనాల మరమ్మత్తులను నిర్లక్ష్యం చేశారన్నారు. గోరుకల్లు రిజర్వాయరు ఉంగినప్పటికి ఎలాంటి మరమ్మతులు చేపట్టాకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్ర న్యాయం శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కెసి కెనాల సంబందించి స్తీరీకరించిన అయకట్టుకు నీటిని సరఫరా చేయాలంటే గుండ్రెవుల ప్రాజకెక్టు శాశ్వత పరిస్కారమ అన్నారు ఎమ్మెయల అందరూ మాట్లాడుతూ గుంకడ్రెవుల ప్రాజెక్టు పూర్తి చేస్తే కెసి కెనాల్‌కు శాశ్వత పరిస్కారము దొరుకుంతుందన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి

**పాములపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

పాములపాడు స్థానికపోలీస్‌స్టేషన్‌ను ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్బంగా పలురికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఉండాలని, ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. అక్రమంగా నాటుసారా, మద్యం విక్రయాలపై నిఘా ఉంచాలని అలాంటి వారిపట్ల కేసులు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట సురేష్‌బాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## యువతి మృతి సంఘటన.. ప్రమాదవశాత్తూ జరిగిందే..!

**యువకుడి పరిస్థితి కూడా విషమం : జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**

**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్‌లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద సంఘటన ప్రమాదవశాత్తూ జరిగిందేనని, ఇందులో ఎలాంటి కుట్ర కోణం లేదని జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబులు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒకే గదిలో ఉన్న యువతీ, యువకులు అగ్ని ప్రమాదానికి గురి కావడం, యువతి అక్కడికక్కడే మృతి చెందడం, యువకుడు తీవ్ర గాయాలకు గురైన సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. నందికొట్కూరులో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినికి, వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన యువకుడికి చాలా కాలం నుంచి పరిచయం ఉందన్నారు. అ యువకుడు యువతిని హతమార్చాడని వచ్చిన వదంతుల్లో వాస్తవం లేదన్నారు. యువతి ఫోన్ చేస్తేనే అదివారం రాత్రి అ యువకుడు నందికొట్కూరుకు వచ్చి అ అమ్మాయి ఉండే ఇంటికి వచ్చాడని, ఇద్దరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఒక మూలన ఉండే టిన్నర్ లిక్విడ్ లీక్ అయ్యిందని, దోమల నివారణ కోసం మంచం కింద ఉండే జెట్ కాయిల్ దగ్గరకు టిన్నర్ చేరుకోవడంతో ఒక్కసారిగా గదిలో మంటలు వ్యాపించాయన్నారు. ఈ సంఘటనలో యువతి వెంటనే చనిపోగా, యువకుడు తీవ్ర గాయాలకు గురయ్యాడన్నారు. తాము కూడా మొదట కుట్ర కోణంతో పాటు అన్ని కోణాల్లో విచారణ చేపట్టగా టిన్నర్ వల్లే ఈ సంఘటన తలెత్తిందని తేలిందన్నారు. కాగా తీవ్ర గాయాలకు గురైన యువకుడు కూడా వెంటిలేటర్‌పై ఉన్నాడని, అతడి అరోగ్య పరిస్థితి కూడా క్షీణించి విషమంగా ఉందన్నారు. అతడు ఇచ్చిన వాంగ్మూలంలో కూడా ఇద్దరం పడుకున్నామని, అగ్ని ఎలా వచ్చిందో తెలియదని చెప్పాడన్నారు. యువతిని అంతమొందించిన యువకుడు అంటూ అవాస్తవం ప్రచారం అయ్యిందని, ఇందులో ఎలాంటి కుట్ర కోణం లేదని తమ విచారణలో వెల్లడైందన్నారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసునమోదు చేశామన్నారు. యుక్త వయస్సుకు వచ్చిన పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్బంగా వారు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ రామాంజినాయక్, సీఐలు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.




# అప్పై చేయడం వరకే..!?

- సంవత్సరాలు గడిచినా.. పనిచేయని ప్రింటర్
- సామాన్యులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు

**ఆదోని,డిసెంబరు 10,ప్రభాతవార్త**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకూడదనేఉద్దేశ్యంతో గత వైసిపి ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కొన్ని సచివాలయాల్లో మాత్రం సచివాలయ ఉద్యోగస్తులు సమయపాలన పాటించకుండ ప్రజలను ఇబ్బంది పెట్టడం ఒకరకం అయితే అరెకల్ గ్రామంలో మాత్రం గత రెండు సంవత్సరాల నుంచి ప్రింటింగ్ మిషన్ పనిచేయకపోవడంతో సచివాలయంలో అప్లై చేసుకున్న దృవీకరణ పత్రాల కోసం పట్టణం వైపు పరుగులు పెట్టాల్సిన దుస్థితి. ఇక్కడ అప్లై చేసుకున్నాం కదా పత్రాలు కూడా ఇక్కడే ఇవ్వాలని అడిగితే ఇక్కడ మిషన్ పనిచేయట్లేదు మేము ఏం చేయాలని వేరే ఎక్కడైనా ప్రింట్ తీసుకోవాలని ఉద్యోగులు ఉచిత సలహాలు చెబుతున్నారు. దీంతో ఏమి చేయని దుస్థితిలో వేరే సచివాలయాలలో పేపర్లు ప్రింటింగ్ కోసం వెళితే అక్కడ మళ్లీ ఫీజు మరియు పేపర్‌లో ప్రింట్ తీసినప్పుడు ఇంకో ఫీజు ఇలా రెండు విధాలుగా ఫీజులు చెల్లించి పత్రాలను తీసుకోవాల్సిన దుస్థితి ఇక్కడ ఉందని ప్రజలు వాపోతున్నారు. ముందుగానే ప్రింటింగ్ మిషన్ పనిచేయడం లేదని చెబితే వేరే చోట అయినా అప్లై చేసుకునేవారిమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సచివాలయంలో వారి యొక్క సర్వీసుల కోసం అప్లై చేసి తీరా అక్కడ మిషన్ పనిచేయదని చెప్పడం ఏమిటని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇదే విషయమై ప్రభాతవార్త పంచాయతీ కార్యదర్శి బాబును వివరణ అడుగగా నేను వచ్చి రెండు నెలలు మాత్రమే అయ్యిందని ఆ మిషన్‌ను రిపేరు చేస్తే డబ్బులు రావని అందుకోసం నేనేం చేయలేనని చేతులు దులుపుకున్నారు.




## శ్రీశైలం తలనీలాల కట్టలో..

# బ్లేడు పడితే.. బ్యాగు తెగాల్సిందే...!

- నీ చెంత క్షురుకుల చోద్యం ఏమిటి మల్లన్న...?
- కల్యాణకట్టలో కలెక్షన్ల మాటేంటి స్వామి...?

**మల్లన్న నీ చెంత ఇదేమి చోద్యం స్వామి...! కంచే చేను మెస్తుందన్న సామెతలా శ్రీశైలం కళ్యాణకట్ట క్షురకులు తీరు దాపురిస్తుందని చర్చగా మారడం గమనార్హం.నీకు భక్తులు సమర్పించే తలనీలాల కట్టలో బ్లెడు పడితే బ్యాగు తెగాల్సిందే నంటు భక్తులు పెదవి విరుస్తున్నారు.కల్యాణ కట్టలో ఈ కలెక్షన్ల...? మాటేంటి స్వామి అంటూ మల్లన్న భక్తులు వాపోతున్నారు.**






**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్10,ప్రభాతవార్త :** శ్రీశైలం కళా ్యణ కట్టలో విధులు నిర్వర్తిస్తున్న నాయిబ్రాహ్మణులు రమారమి 128 మంది వరకు విధులు నిర్వరి ్తంచడం జరుగుతుంది.మల్లన్న భక్తుల పట్ల శ్రద్ధగా విధులను నిర్వర్తించాల్సిన వారు ఇక ఎముంది అక్రమాలకు తేరలేపి వసూల్ రాజా...? వసూల్ రాజా..? అంటూ అడ్డదారిలో భక్తుల వద్ద అప్పనంగా గుంజుతున్నారని భక్తుల్లో ఆరోపణలు వెల్లువేతు ్తున్నాయి. మల్లన్నకు మ్రొక్కులు చెల్లించి తమ కోరికలు తీర్చమని అడిగే భక్తులకు కళా ్యణకట్ట వద్ద అవస్థలు తప్పడంలేదని చర్చానీయాంశంగా మారింది. ఈక్రమంలోనే పాత,క్రొత్త


• వివరాలు 2లో


## పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి బిసి

**నంద్యాల, డిశంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల అర్‌అండ్‌బి అతిధి గృహములో రాష్ట్రరోడ్డు భవనాలు,పెట్టుబడులు మౌళిక వసతుల శాఖమంత్రి బిసి జనార్దనరెడ్డి పోలీసుల గౌరవ వందనము స్వీకరించారు. మంగళవారమొ నంద్యాల కలెక్టరేట్‌లో డిడిఅర్‌సి మీటింగు నిర్వహించారు. అంతకు మునుపు అర్‌అండ్‌బి అథితి గృహమునకు చేరుకున్న మంత్రి బిసి జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా నేతృత్వములో మంత్రికి పోలీసులు గౌరవ వందనము చేశారు.



# రాబోయే రోజుల్లో అధికవర్షాలు రైతులు జాగ్రత్తలు వహించాలి

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** అల్పపీడనం వల్ల ఈనెల 11, 12 తేదిల్లో అధిక వర్షాలు కురుస్తాయి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రుద్రవరం మండల వ్యవసాయ అధికారి బివి నాగేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం రుద్రవరం మండలం ఆర్ నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్పపీడనం వల్ల వర్షాలు వస్తాయి అందుకు అనుగుణంగా కోతకు సిద్ధంగా ఉన్నటువంటి వరికోతలను నిలిపివేయాలని ఇదివరకే కోసిన ధాన్యాన్ని టార్పలిన్స్ తో కప్పుకొని ధాన్యాన్ని కాపాడుకోవాలన్నారు. అదేవిధంగా




కలాల్లో అరబోసిన ధాన్యాని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని రంగు, చెడువాసన రాకుండా ఒక క్వింటా ధాన్యానికి ఒకకేజి ఉప్పు చల్లకోవడం ద్వారా గింజ మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించవచ్చన్నారు. అలాగే రబీ పంటలో సాగుచేసిన వివిధ రకాల పంటలను ప్రతిరైతు రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పంటల భీమా చేసుకోవాల్సిన రైతులు వరికి ఈనెల 31న జొన్న, వేరుశెనగ, డిసెంబర్ 15 లోపు భీమా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, ఫహిమా తబస్సుం, రైతు సేవా కేంద్రాల సిబ్బంది నాగ ఫణింద్రకుమార్, లాలు, గోపీ, రామ, రైతులు పాల్గొన్నారు.

## సాహిత్యప్రక్రియలు విద్యార్థులకు జ్ఞాపకశక్తి, అష్టావధానం పట్ల అవగాహన పెరగడానికి అవసరం

**కర్నూలు విద్య, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** సాహిత్యప్రక్రియలు విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరగడానికి, అష్టావధానం పట్ల అవగాహన పెంచడానికి అవసరమని క్లస్టర్ యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ సందేశమిచ్చారని తెలుగు శాఖ అధ్యక్షురాలు డా. ఎం షామీదా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 క్లస్టర్ యూనివర్శిటి పరిధిలోని సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తోపుదుర్తి వెంకట్రామ్ తెలుగుశాఖ ఆధ్వర్యంలో అష్టావధాన సభ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. సాహితి ప్రముఖులు, బాషాభిమానులు, భాషా వేత్తలు అందరు హాజరుకావాలని తెలుగుశాఖ అధ్యక్షురాలు డా.ఎం షామీదా బేగం కోరారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ రెవిన్యూ సదస్సులు

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమంలో రెవిన్యూ మీద ఎక్కువగా అర్జీలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై దృష్టిసారించి భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని రుద్రవరం ఎమ్మార్వో మల్లిఖార్జునరావు అన్నారు. మంగళవారం రుద్రవరం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో రెవిన్యూసదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మార్వో మల్లిఖార్జునరావు మాట్లాడుతూ భూసమస్యలు, సర్వేకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. పాతకాలం డాక్యుమెంట్లలోని భూమి అన్‌లైన్‌లో తక్కువగా ఉందని, మాకు చెందిన భూమి వేరేవారికి ఎక్కిందని అర్జీలు వస్తున్నాయన్నారు. ఇప్పటికి 16 అర్జీలు వచ్చాయని అర్జీలు తీసుకొని రసీదులు ఇచ్చి 45 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ భూములపై చుక్కల భూములపై అర్జీలు కలెక్టర్ కార్యాలయానికి పంపించి పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న మస్తాన్ యాదవ్, విఆర్ఓలు ఓబయ్య, పుల్లయ్య, మండలస్థాయి అధికారులు, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొలిమిగుండ్లలో కిశోరి వికాసం పై అవగాహన సదస్సు

**కొలిమిగుండ్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల సమావేశ భవనంలో ఐసిడీఎస్ ఆధ్వర్యంలో వీఆర్వో, ఆశా వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం కిశోరి వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడీఎస్ ఏసిడీపీవో రోజారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు, పౌష్టికాహారం, ఆరోగ్య సమస్యలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మొదలైన అనేక విషయాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మా, త్రివేణి తదితర అంగన్‌వాడీ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**కోడుమూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ బి.కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూసమస్యలు ఎవైన ఉంటే వాటిని ఈ సదస్సుకు తీసుకొచ్చి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన సదస్సుల్లో గ్రామంలోని రైతులకు సంబంధించిన 36 ససమ్యలపై అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు రైతులకు హామిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్, కోడుమూరు వ్యవసాయశాఖ ఎడిఏ సాలురెడ్డి, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్, గ్రామ విఆర్వోలు సురేష్, పాండురంగయ్య, ఎల్లప్ప, పరమేష్, బీరప్ప, సర్వేయర్లు బాలన్న, రాఘవేంద్ర, రవి, గీత, అటవీ శాఖ అధికారులు, విలేజ్ సర్వేయర్లు, సబ్‌రిజిస్టార్ అధికారులు, గ్రామ సర్పంచ్ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామానికి కావాల్సిన విత్తనం గ్రామస్థాయిలోనే తయారుచేసుకోవాలి

**వెలుగోడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** గ్రామానికి కావాల్సిన విత్తనం గ్రామస్థాయిలోనే తయారుచేసుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలియజేశారు. వెలుగోడు మండలం వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాల్లో ఏవో పవన్ పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో గ్రామ విత్తన ఉత్పత్తి పథకం గురించి వివరించారు. వారు మాట్లాడుతూ రైతులు తామే స్వయంగా విత్తనాలను ఉత్పత్తిచేసుకోవాలన్నారు. విత్తనోత్పత్తిలో ప్రధాన అంశంలో పంటలో కేళీలను తీయుట వెన్ను లక్షణాలు గింజరంగు అకారం, పరిమాణం మొదలగు లక్షణాలు తేడా మొక్కలను సమూలంగా తీసివేయాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. అనంతరం వరి కోత కోసినప్పుడు నూర్పిడి సమయంలో యాంత్రీక కల్తీ అనగా యంత్రాల దా ్వరాగానీ మనష్యుల ద్వారా పనిముట్ల ద్వారా ఇతర రకాల గింజలు కలువకుండా జాగ్రత్త వహించాలి. విత్తనాన్ని ఎండబెట్టినప్పుడు తేమశాతం 13 శాతానికి చేరుకునేవరకు బాగ ఎండలో ఎండబెట్టాలి. కలాల్లో యంత్రిక కల్తీ లేకుండా చూడాలి. విత్తన నిల్వకు బాగ శుభ్రం చేసిన గోనె సంచులను లేదా కొత్త సంచులను వాడాలి. అలాగే నిల్వచేసే సమయంలో అధిక తేమశాతం అధిక ఉష్ణోగ్రత్తకు గురికాని గాలి వెలుతురు బాగ తగిలే ప్రదేశాల్లో నిల్వచేయాలి. ఈవిధంగా మెలకువలు పాటిస్తే నాణ్యమైన విత్తనాన్ని రైతులు తమ తమ పొలాల్లో తామే స్వయంగా తయారుచేసుకొని విత్తనాల ఖర్చు తగ్గించుకోవడమే కాక కల్తీ విత్తనాల బారీన పడకుండా తమను తాము రక్షించుకుని అధిక దిగుబడులను సాధించవచ్చని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, స్వర్ణలత, పలువురు రైతులు పాల్గొన్నారు.



## రైతులు క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

**వి.తిమ్మాపురం(మంత్రాలయం), డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపంటను విక్రయించుకోవాలనే రైతులు సిసిఐ ద్వారా నమోదుచేసుకోవాలన్నారు. ఈ-క్రాప్ బుకింగ్‌తో రైతులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయశాఖ అధికారులు తెలియజేసే విలువైన సలహాలు, సూచనలతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ విజయ్ అధిక స ంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## నీటిసంఘం ఎన్నికలు రహస్య ఓటింగ్ విధానంతో జరపాలి

– చిప్పగిరి ఎంపిపి దంపతులు హేమలత, మారయ్య

**చిప్పగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త** త్వరలో జరగబోయే నీటి సంఘం ఎన్నికలు రహస్య ఓటింగ్ విధానంతో నిర్వహించాలని చిప్పగిరి మండలం ఎంపిపి దంపతులు జూటూరు హేమలత, మారయ్యలు కలెక్టర్ రంజిత్ భాషను ఓ ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో నిర్వహించే నీటి సంఘం ఎన్నికల్లో బహిరంగ ఓటింగ్ విధానాన్ని నిర్వహించకుండ, రహస్య ఓటింగ్ విధానం నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను, సంబంధిత అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. చిప్పగిరి మండలం మారుమూల ఫ్యాక్షన్ మండలమని ఇలాంటి మండలంలో బహిరంగంగా నీటి సంఘం ఎన్నికలకు రైతులు చేతులెత్తితే గొడవలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. దీంతో రైతులు ఎవరు వచ్చి బహిరంగంగా చేతులెత్తరని నాయకులకు భయపడతారని తెలిపారు. అదే రహస్య ఓటింగ్ విధానం అయితే రైతులు ఓటింగ్‌లో పాల్గొంటారని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపి రహస్య ఓటింగ్ విధానం ద్వారా చిప్పగిరి మండలంలో నీటి సంఘం ఎన్నికలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్‌స్వామి, లింగన్న, ఓలప్ప తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు అందుబాటులో ఉండాలి

**మంత్రాలయం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** విద్యుత్‌ను వినియోగించే వినియోగదారులకు విద్యుత్‌శాఖ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఏపిఎస్‌పిడిసిఎల్(ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఛైర్‌పర ్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. మంత్రాలయంలోని రాఘవేంద్రనగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ఛైర్‌పర ్సన్ దృష్టికి తెలియజేశారు. త్వరలోనే అధికారులు పర్యటించి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఈ సదసు ్సకు రానివారుకూడా ఆన్‌లైన్‌లో తమ సమస్యను తెలుపవచ్చన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లించి ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ విజయరాజు, ఎస్‌ఈ ఉమాపతి, ఏడిలు శాంతిస్వరూప్, నాగభూషణం, ఏఈలు గోవిందు, వీరేష్, సుబ్బయ్య, నరసన్న, మధుసుదన్, గురుమూర్తి, నాగేంద్ర, ప్రసన్న ఆంజనేయులు, ఏఏఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్10, ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## శ్రీకుమారస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్10, ప్రబాతవార్త** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశష్ట అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహఫీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## పేదల అభ్యున్నతి టిడిపి ధ్యేయం..!

– టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు



**ఆదోని, డిసెంబరు 10, ప్రభాతవార్త :** పేదల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని అరెకల్ గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ బడుగు, బలహీన, దళిత, శ్రామిక, కర్షక, కార్మిక, మైనార్టీ వర్గాలకు నాలుగు దశాబ్దాలుగా అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరెకల్ రామకృష్ణ, రంగస్వామినాయుడు, రంగన్న, రామస్వామి, బసవరాజు, అయ్యన్న, అంజి, కృష్ణారెడ్డి, వీరేష్, జయరాం, నాగరాజ్, గిడ్డయ్య, శేషిరెడ్డి, శంకర్‌రెడ్డి, భీమా, బాబునాయుడు, సయ్యద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

:–మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి



**బూదూరు(మంత్రాలయం), డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదసు ్సలతో రైతుల భూముల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో రెవిన్యూ సదసు ్స నిర్వహించారు. గ్రామ రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను ధరఖాస్తుల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంచి అవకాశం ఇచ్చిందన్నారు. గ్రామంలో 13మంది రైతులు తమ భూము ల సమస్యలు పరిష్కరించాలని నివేదించారన్నారు. త్వరలోనే రైతుల భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదాము , విఆర్ఓలు భీమన్నగౌడు, ఆనందు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## భూవివాద సమస్య పరిష్కారం..

:– ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు :– ఆర్డీఓ భరత్ నాయక్



**దేవనకొండ, డిసెంబరు 10, ప్రభాతవార్త** కుంకనూరు గ్రామ రెవెన్యూ పరిధిలో దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద గత అనేక ఏళ్లుగా నెలకొన్న భూవివాద సమస్యను పరిష్కరించినట్లు, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఆర్డీ ఓ భరత్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లేడుబుడకల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని క్రాస్ రోడ్డులోని వివాదాస్పద భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు 591సర్వేనంబర్‌లో 6.58ఎకరాల వంక పోరంబోకు ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు వేశామన్నారు. 5.97సర్వేనంబర్‌లోని భూమి పట్టా భూమి అని అన్నారు. 597సర్వేనెంబర్‌లో 7సెంట్లు ప్రభుత్వ భూమి తేలిందని ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. 5.97సర్వేనెంబర్ పూర్తిగా ప్రైవేట్ ల్యాండ్ అని ఆ సర్వేనెంబర్‌లో దేవాదాయ భూమి, ప్రభుత్వ భూమి ఉన్నదన్న ఆరోపణ అవాస్తవమని అన్నారు. వదంతులను ఎవ్వరు నమ్మవద్దని మీకు ఎటువంటి అనుమానం ఉన్నా రెవెన్యూ ఆఫీస్‌కు వెళ్లి రెవెన్యూ రికార్డులు తనిఖీ చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. 593/1,595,596సర్వేనెంబర్లు అన్ని కూడా ఆర్.ఎస్.ఆర్.ఆర్.హెచ్ రికార్డుల ప్రకారం ప్రైవేట్ పట్టా భూములే అని ఈ భూములలో ఎటువంటి ప్రభుత్వ భూమి లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం, మండల సర్వేయర్ మేఘశ్యామ్ శర్మ, విఆర్ఓ హరికృష్ణ పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

:– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి




**ఆలూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త** వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, జిల్లా కమిటీ సభ్యులు భూపేష్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి 2024-25బడ్జెట్‌లో నిధులు కేటాయించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, 8టిఎంసిలతో నిర్మాణం చేపట్టాలన్నారు. వేదావతి ప్రాజెక్టు సుబ్బరాయుడు అనే ఇంజనీర్‌తో పరిశీలించి అనంతరం తుంగభద్ర డ్యాం నుంచి ఆ నీరు ఎలా వృధా అవుతాయి వాటిని ఎలా అరికట్టాలి, సాగు, తాగుకు 8టిఎంసిలతో హాలహర్వి మండలం బిల్లేహాల్ దగ్గర ప్రాజెక్టు నిర్మాణం మధ్యలో ఆగిపోవడం జరిగిందని దీనికి నిధులు కేటాయించి పునర్నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుక అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, రంగన్న, సిద్దేశ్వర కాలనీ శాఖ సమితి కార్యదర్శి సిద్దప్ప, పెద్దహోతూరు రాముడు, వన్నూరు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో మమేకమై ఉండాలి

– చిప్పగిరి ఎస్ఐ సతీష్‌కుమార్



**చిప్పగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త :** సమాజంలో పోలీసులు విధులలో భాగంగా ప్రజలతో మమేకమై ఉంటూ మెలగాలని చిప్పగిరి ఎస్ఐ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ సాగర్ బదిలీ సన్మాన కార్యక్రమాన్ని పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష రాజకీయ నాయకులు, పాత్రికేయ సంఘాల నాయకులు హాజరై చిప్పగిరి నుండి కర్నూలుకు బదిలీపై వెళ్తున్న పోలీస్ కృష్ణసాగర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో కానిస్టేబుల్ కృష్ణసాగర్ అంకితభావంతో విధులను నిర్వహించి మండలంలో ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు. కృష్ణసాగర్ మాదిరిగా ప్రతిఒక్క కానిస్టేబుల్ విధులు నిర్వహించి పోలీసులకు, ప్రజలకు మంచి సంబంధాలు కలిగే విధంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించినప్పుడే ఏ చిన్న సమాచారం కావాలన్నా తొందరగా పోలీసులకు తెలుస్తుందన్నారు. విధి నిర్వహణలో బదిలీ అన్నది సర్వసాధారణమని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా విధుల పట్ల అంకితభావంతో నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఖాదర్‌భాషా, సుబ్రమణ్యం, పోలీసులు భాస్కర్, షబ్బీర్, తిప్పన, రామోజీ, ఏఆర్ కానిస్టేబుల్ మద్దిలేటితో పాటు జర్నలిస్టు సంఘాల నాయకులు గోవిందరాజులు, యూసుఫ్, రవి, నాయకులు హరి, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో రెయిన్‌బో స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**పెద్దకడుబూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త** కర్నూలులో జరిగిన భగవద్గీత శ్లోకాల జిల్లా స్థాయి పోటీల్లో పెద్దకడుబూరు రెయిన్‌బో స్కూల్ విద్యార్థిని లావణ్య ప్రతిభ చాటింది. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న లావణ్య భగవద్గీతలోని 47 శ్లోకాలను ఏకధాటిగా చెప్పి మూడవ బహుమతి సాధించింది. భగవద్గీత శ్లోకాల పోటీల్లో ప్రతిభ చూపిన లావణ్యను మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. విద్యార్థిని భవిష్యత్తులో చదువులో కూడా రాణించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లయ్య, రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బయలు వీరభద్రస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్10, ప్రభాతవార్త** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. పంచామృతాల తోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**SHORT E-TENDER NOTICE FOR CUSTOM PROCESSING**

Short E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF VARIOUS SEEDS PRODUCED DURING THE KHARIF-24 ON RATE CONTRACT BASIS. The tender documents may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **16.12.2024 at 03.00 P.M. and will be opened on same day at/after 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender documents.

Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.

No. Engg 2(01)/Kh-24 /NSC: HYD/24-25
DATED: 10.12.2024

(Gajanand Singh)
REGIONAL MANAGER

